గేడా రంగారావు

చివరి మనిషి

ముద్దా సురేష్

అది 2000 వ సంవత్సరం!

పెరిగిపోయిన నాగరికతతో బాటు మానవుడిలో పేరుకు పోయిన స్వార్థపూరిత ఈర్ష్యాద్వేషాలకు వీడ్కోలు పాడిన వత్సరం!

ఎన్నడో పెద్దలు నగుమోముతో నుడివిన 'పెరుగుట విరుగుట కొరకే' నన్నసూక్తిని నిజంగా నిజంచేసిన రాహు నాగం! కేతుగానం!!

ఎన్నో వేల ఏళ్ళ బంగరు భవిష్యత్తు దూరంగ ఉండగనే కలియుగాంతాన్ని నిముషాల్లో కొని తెచ్చుకొన్న మనిషి మాత్సర్యానికి నిర్యాణం_2000 వ సంవత్సరం!

అదే మూడవ ప్రపంచయుద్ధం. ముచ్చటగా మూడు

గంటల్లో ముగిసింది. కలియుగం అంతమైంది.

ఎలా మొదలైందో, ఎవరు ప్రయోగించారో తెలియదు. ఓ చీకటి రాత్రిలో రెండు ఇంటర్ కాంటినెంటల్ బాలిస్టిక్ మిస్సైల్స్ (ఐ సి బి మ్) రివ్వున వెళ్ళి న్యూయార్క్ సిటీలో పడ్డాయ్. భూమి కంపించినట్లయింది. ఊహించని పరిణామం అది. లేకపోతే వాటి రాకను రాడార్‌లో చూసి యాంటీ మిస్సైల్స్‌తో వాటిని గాల్లోనే పడగొట్టొచ్చు. ప్రపంచమంతా అట్టుడికిపోయింది.

ప్రెసిడెంట్ ఆఫ్ అమెరికా రెచ్చిపోయి ఆర్డర్లు జారీ చేశాడు. అంతే మరుక్షణం సుమారు 6,000 మెగా టన్నుల హైడ్రోజన్ బాంబు బ్రహ్మప్రళయంతో బ్రద్దలైంది. దాంతో తిక్కరేగిన రష్యా నైట్రోజెన్ బాంబును ప్రేల్చింది.

జర్మనీ ఆటంబాంబు, మరోదేశం నేసాంబాంబు, ఏ దేశానికి ఆదేశం వాళ్ళు - వాళ్లువాళ్ళు కనిపెట్టుకున్న బాంబులని పేల్చారు. దేవుడు బ్రెయిన్ వాష్ చేసాడేమో? ఆ సమయంలో ఏ ఒక్కడి మేధస్సు సక్రమంగా పని చేయలేదు.

దేశాల్ని శాంతపరచి మూడవ ప్రపంచయుద్ధం నిర్మూలించే ఆలోచన ఎవరికీ రాలేదు. వచ్చినా వాడిమాట పట్టించుకొనే నాధుడు లేడేమో!

ఏ సమయంలో ఎవడు గెలిచాడు? అన్న హుషారు ప్రతీవాడిలోను పేరుకుపోయింది. ఏ దేశాన్కి ఆ దేశం తమ గరిష్ఠశక్తిని ఉపయోగించింది.

నాశనం! సర్వనాశనం!

అంతా గంటల్లో, మూడు గంటల్లో జరిగిపోయింది. అన్ని దేశాల్లోను, బాంబులు వదిలిన చోట్ల వేల అడుగుల ప్రమాణంలో గోతులు పడ్డాయ్! బాంబుల తాలూకు పొగ ఆకాశంలో మబ్బుల్లా పేరుకుపోయింది.

ప్రపంచం మొత్తంలోని గాలి—అంటే ప్రాణవాయువు విషంగా మారింది.

ప్రాణంమీద తీపితో, నేరం చేసిన నేరస్థుడిలా, హత్యచేసిన హంతకుడిలా కంగారుపడిపోయి ప్రజలు తమను కాపాడుకొనే తొందరలో ప్రాణవాయువు భద్ర పరచుకోలేదు. సృష్టిలో చెప్పబడే అరవై నాలుగుకోట్ల జీవరాసులు ఆ విషవాయువుకి బలి అయిపోయాయ్.

సరిగ్గా అదేసమయంలో—

2

బీప్...బీప్...మన్న శబ్దం వినబడి ఉలిక్కిపడి ఓ స్విచ్ నొక్కింది—రోదసీ దుస్తుల్లో ఉన్న ఆస్ట్రొనాట్ మిస్. మంజుల. ఆమె ఎదురుగా రకరకాల యంత్రాలున్నాయ్.

మిస్. మంజుల భారతదేశం సరిక్రొత్తగా ప్రయోగించిన "శౌర్యభాట" అనే ఉపగ్రహంలో గ్లోబ్‌కి 200 మైళ్ళ ఎత్తున తిరుగుతోంది. భారత వైజ్ఞానికుల పురోభివృద్ధికి తార్కాణం 'శౌర్యభట.' భూతలంపై గనుల నిక్షేపాలను అన్వేషించటాన్కి ప్రయోగించబడిన శాటిలైట్ అది.

మిస్ మంజుల టెలివిజన్ స్క్రీన్ వైపు చూసి అదిరి పడింది. మామూలుగా గ్రౌండ్ కంట్రోల్ డైరెక్టర్ ముఖం కనపడ్డం లేదు అందులో. స్క్రీన్ తెల్లటి పొగలను సినిమాలా చూపిస్తోంది. హెడ్‌ఫోన్స్ చెవులకు తగిలించు

కున్న మంజుల పవర్ ఫుల్ టూవే రేడియో మైక్ 'ఆన్' చేసింది.

"ఆపరేషన్ శౌర్యభట...ఆపరేషన్ శౌర్యభట... దిసీజ్ మిస్. మంజుల. మిస్టర్ దులాల్ గుహా! వాట్ హాపెండ్? ఓవర్" స్విచ్ నొక్కిందింది మంజుల.

"గ్రౌండ్ కంట్రోల్...గ్రౌండ్ కంట్రోల్ డైరెక్టర్ దులాల్ గుహ రిపోర్టింగ్...మిస్. మంజుల! మధ్యలో ప్రశ్నలు వేయకు పూర్తిగా విను. కొంప మునిగింది. కాదు ప్రపంచం మునిగింది. బాంబింగ్ ప్రభావంచే ప్రపంచ మంతా సర్వనాశనమైంది మిస్ మంజులా! ఆకాశంలో పొగలు కమ్ముకున్నాయి. నా ముఖం నీకు కనబడదు. మేం నిర్ణయించిన లాండింగ్ డేట్ మర్చిపో. మరో రెండు నెలలదాకా భూతలంపై దిగే ప్రయత్నం చేయకు" ఊపిరి బిగించి ఎలాగో మాట్లాడుతున్న డైరెక్టర్ దులాల్ గుహ గొంతుపట్టుకొని ఖంగుఖంగున దగ్గుతూ ఏదో చెప్ప బోయాడు.

మిస్ మంజుల మళ్ళీ స్విచ్ నొక్కింది. "బట్ సర్! నాకు ఆహారం మరో 15 రోజుల కంటే సరిపోదు."

"స్టాప్ యువర్ నాన్సెన్స్ మంజూ! ఇల్లు కాల్తుంటే బీడీ కోసం వెతికినట్లు మాట్లాడకు. తిండి తగ్గించు కేవలం బ్రతకడానికి అవసరమైనంతే వేసుకో అ...యామ్ గోయింగ్ కిడ్! సృష్టిలో నువ్వే...చివరి మనిషివి. నేను చెప్పినట్లు..." జి. సి. డైరెక్టర్ దులాల్ గుహ మాటలు ఇంకా పూర్తి కాలేదు. అప్పటికే అతని ఊపిరితిత్తుల్లో విషవాయువు నిండుకొంది. ఎదురుగా ఉన్న యంత్రాలపై దులాల్ గుహ నిర్జీవంగా వాలిపోయాడు.

ఏదో అడగబోతున్న మంజుల ఒక్క క్షణం ఆగిపోయింది. "డైరెక్టర్!" ఆత్రుతగా పిల్చింది.

హియరింగ్ ఫోన్స్ మౌనం వహించాయ్. భవిష్యత్తు సూచిస్తూ ఆమె ముఖం పాలిపోయింది. మంజుల మస్తిష్కంలో ఆలోచనలు ఏటి వడ్డున చేపపిల్లలా గెంతసాగాయి.

3

గ్రౌండ్ కంట్రోల్ డైరెక్టర్ ఆదేశానుసారంగా, రెండు నెలల తర్వాత మిస్ మంజుల భూమిపై కాలు పెట్టింది. అంతా నిర్మానుష్యంగా కనిపించింది.

మిస్ మంజుల అయోమయంగా ఢిల్లీ నగరపు వీధుల్లో నడుస్తోంది. ఆమె ముఖం ఏదో అంతులేని భయాన్ని సూచిస్తోంది. రోడ్లమీద జనం ఎక్కడా లేరు. సన్నగా మంచు కురుస్తోంది. గాలికి రోడ్లమీద పడి వున్న కాగితాలు కొట్టుకుపోతున్నాయ్. నగరమంతా తుఫాన్ వచ్చి వెలిసినట్లు నిస్తబ్ధత అలుముకుంది. కనీసం పశువులు, జంతువులు పక్షులు కూడా మచ్చుకైనా ఎక్కడా కనిపించడంలేదు.

రోడ్లమీద మాత్రం చాలా కార్లు, మోటార్ బైక్లు, వదిలివేయబడి దీనంగా చూస్తున్నట్లున్నాయి. కొన్ని కార్లు మామూలుగా రోడ్ ప్రక్కన పార్క్ చేసి వుంటే, మరికొన్ని వందల కార్లు రోడ్డు కడ్డంగా వదిలివేయబడి వున్నాయి. ఇంకొన్ని ఎలక్ట్రిక్ పోల్స్కీ, ప్లాట్ఫామ్స్కీ బిల్డింగులకీ గుద్దుకొని పగిలి పడివున్నాయి. వాటిలోని శవాల తాలూకు ఎముకలు చెల్లాచెదరుగా కనిపిస్తున్నాయి

నిశ్శబ్దం!

చాలా నిశ్శబ్దం!!

ఏ కవీ, ఏ రచయితా వర్ణించలేనంత నిశ్శబ్దం!!!

ఎక్కడా కనీసపు చప్పుడు కూడా లేదు. హోరుమనే గాలి శబ్దం తప్ప యింకేమీ లేదు. మిస్ మంజులకు మతి పోతోంది. కాదు పిచ్చెక్కిపోతోంది. ఏం చెయ్యాలో తోచడం లేదు. కాని ఈ విశాల ప్రపంచంలో తాను ఒంటరిగా ఎలా జీవించాలో తల్చుకుంటే ఆమె ఒళ్ళంతా చమటలు పడుతున్నాయి. అలా సాయంత్రంవరకు బజార్లు తిరుగుతూనే వుంది.

కొంత సేపటికి మంజుల తన కాళ్ళు పీకుతున్నట్టు గ్రహించింది. అటూ ఇటూ చూసింది. రోడ్ వారగా వున్న ఓ రోల్స్‌రాయిస్ కారు ఆమె నాకర్షించింది. దాని దగ్గరగా నడిచింది మంజుల. చిన్నగా నవ్వుకుంది.

ఇప్పుడు ప్రపంచంలోని ఆస్తి అంతా తనదే! తన కిప్పుడు ఇన్‌కమ్‌టాక్సు, వెల్తుటాక్స్‌లాంటి భయాల్లేవు.

సీటు ప్రాంతంలో వున్న ఎముకలను, చర్మాన్ని రోడ్ మీదకి తోసేసి, విశ్రాంతిగా స్టీరింగ్ ముందు కూర్చొంది.

అంతలో......

ఆమెకు ఎవరో పరుగెడుతున్న శబ్దం వినిపించింది.

"ఆమెను చంపాలి...కొట్టు...పట్టుకో..." అన్న కేకలు వినపడ్డాయి.

మంజుల చెవులు రిక్కించింది. ఆ కేకలు...?? తనతో పాటు ఇంకా మనుషులు బ్రతికి వున్నారా?

మంజుల ఓ స్విచ్ నొక్కింది. హెడ్‌లైటు 'చక్'న వెలిగాయి. హెడ్‌లైట్ల కాంతిలో ఆమెకు యిద్దరు ముసుగు మనుషులు తన కారువైపే పరుగెత్తుకు రావడం కనబడింది. వాళ్ళ చేతుల్లో కర్రలున్నాయి.

విద్యుత్ కాంతి వాళ్ళ కళ్ళల్లో దూసుకుపోవడంతో ఆ యిద్దరు ముసుగు వ్యక్తులు కెవ్వున అరిచారు. అకస్మా

త్తుగా చేతులు కళ్ళ కడ్డం పెట్టుకొని వెనక్కి పరు గెత్తారు.

కాంతి ముఖం మీద పడినంత మాత్రాన కేకలు పెట్టడం ఎందుకు? ఎందుకు వాళ్ళలా కాలికి బుద్ధి చెప్పారు?

మంజులలో పట్టుదల పెరిగింది. ఆమె యాక్సిలేటర్‌ను అదుక్కుంటూ నొక్కింది. ముసుగు వ్యక్తులు మరింత వేగంగా పరుగెత్తసాగారు. సిమెంట్ రోడ్ మీద టక్ టక్... చప్పుడవుతోంది. రోల్స్‌రాయిస్ ఆ ఆకారాలకు దగ్గరైంది. ముసుగు వ్యక్తులిద్దరూ తప్పుకోచూసారు. అప్ప టికే ఆలశ్యమైంది. కారు ముందు చక్రాలు ఒకడి మీదకి ఎక్కాయి. వాడు కెవ్వున అరుస్తూ అప్పడంలా మారి పోయాడు. రెండో వ్యక్తి గబగబా ప్రక్కదారి పట్టాడు. మంజుల చివర ముడివేసి ఉన్న ఓ పొడుగాటి తాడును విసిరి అతన్ని ఉచ్చులా బంధించింది. అతను బలంగా గింజుకోసాగాడు. అయితే అలా చేసినప్పుడు యింకా బిగుసుకుపోతోంది త్రాడు.

ఆ ముసుదు వ్యక్తిని దగ్గరగా లాగి అతని వైపు చూసింది మంజుల. అంతే! ఆమె ప్రక్కలో బాంబు పడ్డ ట్లయింది!

ఆ వ్యక్తి ముఖం తెల్లగా పాలిపోయి రంగు పూసిన ట్లుంది. కళ్ళకు ఓ పగిలిన నల్ల కళ్ళజోడు వుంది. పాదాల దాకా నల్లటి ముసుగు. నల్లగా వుండాల్సిన కనుపాపలు తెల్లగా వున్నాయి. జుట్టు బూడిద రంగులో వుంది.

తాను తాడు లాగుతున్నప్పుడు అతను తేలికగా రబ్బరు బొమ్మలా వచ్చేయటం మంజుల గమనించింది.

"ఎవరు నువ్వు? ఎందుకు చంపాలనుకొన్నావు నన్ను?" కోపంగా అడిగింది మంజుల.

అతని పెదాలు కదిలాయి. "మా నాయకుడి ఆజ్ఞ. నువ్వు ఎక్కడున్నా చావు తప్పదు."

"వివరంగా చెప్పు. నువ్వు మనిషివా? దెయ్యానివా? ఇంత తేలికగా వున్నావేంటి?"

ముసుగు వ్యక్తి శబ్దం గాకుండా నవ్వాడు. "నన్ను దెయ్యం మనిషనుకో. అరవై రోజుల క్రితం బాంబింగ్ జరిగినప్పుడు కొంతమంది బార్స్‌లో పీకలదాకా తాగి పడున్నారు. అందులో నేనొకడిని. ప్రొద్దుట లేచి చూచే సరికి మా అవతారాలు మారిపోయాయి. మా ఒంట్లోని విస్కీ గాలిలోని ఆటంబాంబుల తాలూకు విషాన్ని విరిచేసి వుండాలి. మమ్మల్ని సగం దెయ్యం, సగం మనిషిగా చేసింది ఆ సంఘటన.

"మానవుల్లో నువ్వొకతెవే మిగిలావు. నిన్ను బ్రతకనియ్యం. ఈ ప్రపంచాన్ని మాలాంటి యాంటి-హ్యూమన్స్ పరిపాలిస్తాయి."

మంజుల నిశ్చేష్టయై అతని మాటలు వింటూంది. "నీ మీద పరిశోధనలు చేస్తాను. హాస్పిటల్స్‌లో రక్తం దొరుకుతుంది. నీకు ఎక్కించి మనిషిగా మార్చడానికి ప్రయత్నిస్తాను" అంది ఆశగా అతని వైపు చూస్తూ.

"వీల్లేదు. అది మా కట్టుబాట్లకు విరుద్ధం" గొణిగాడు ముసుగు వ్యక్తి.

మంజుల అతడికేసి వింతగా చూసింది. మంచిచేసి మనిషిని చేస్తానంటే మారాం చేస్తున్నాడు. అంటే ఈ దెయ్యం మనుషులకి మానవుడిలో వుండాల్సిన ఆలోచనా శక్తి, మేధస్సు నశించి వుంటాయి.

"నేను పగలంతా తిరిగాను. నీలాంటి మనుషులు ఎవరూ కనబడలేదు. కారణం?" అడిగింది మంజుల.

"మాకళ్ళు డెలికేట్. కాంతిని మేం చూడలేం. అది మా శత్రువు, రాత్రిళ్ళు మాత్రం బయట తిరుగుతాం."

మంజుల కేదో ఆలోచన తట్టింది. అతని ముఖంలోకి లైటింగ్ పెట్టి భయంపెట్టి, అతనిమీద పరిశోధనలు చేయడానికి ఒప్పించాలి అనుకుంది.

ముసుగు వ్యక్తిని తాడుతో బంధించి బాక్ సీట్లో పడేసింది.

"ఊరంతా మా సహచరులున్నారు. నన్ను ఎక్కడికీ తీసుకెళ్ళలేవు." అన్నా డతడు.

స్టీరింగ్ ముందున్న మంజుల ఒకసారి వెనక్కి చూసి కారుని ముందుకు దూకించింది.

కొద్దిదూరం వెళ్ళగానే రోడ్ కడ్డంగా ఓ చెట్టుపడి ఉంది. మంజుల సడన్ బ్రేక్ వేసింది. కారు వెనుకవైపు పకపకా నవ్వులు వినబడ్డాయి కదులుతూ.

మంజుల ఉలిక్కిపడి తల వెనక్కి తిప్పింది. దెయ్యం మనుషులు చీకట్లోంచి గుంపులు గుంపులుగా కారు వెనక్కి పరిగెత్తుకొస్తున్నారు.

"వదలకండి! చంపండి!!" అని కేకలు వినబడు తున్నయ్.

బాక్ డోర్ దడాలున తెరచి—బంధించబడి ఉన్న ముసుగు వ్యక్తిని స్వాధీనం చేసుకొన్నారు దెయ్యం మను షులు. మరికొంతమంది చకచకా ముందు సీటు వద్దకు వచ్చారు.

అంతా నిముషాల్లో జరిగిపోయింది. కాదు క్షణాల్లో...

మంజుల హాండిల్ త్రిప్పి గబగబా సైడ్ మిర్రర్స్‌ని పైకెత్తింది. వాళ్ళు అద్దాన్ని బద్దలు కొట్టే వుద్దేశంతో కర్రలు పైకెత్తారు.

'ప్రస్తుతం వాళ్ళ బారి నుంచి తప్పించుకోవాలి'. మంజుల ఆలస్యం చేయలేదు. బాక్ గేర్ వేసి చటుక్కున కారును వెనక్కి నడిపింది. ఊహించని పరిణామం అది. కారును చుట్టుముట్టిన ముసుగు వ్యక్తులు వెనక్కి విరుచుకు పడ్డారు.

మంజుల అతివేగంగా కారుని రోడ్ చివరకు నడిపింది. ముసుగు వ్యక్తులు తెగించి కర్రలతో ముందుకు పరిగెత్తుకు రాసాగారు. మంజుల ఈసారి యాక్సిలేటర్ ని అదుక్కుంటూ నొక్కేసింది. రోల్స్‌రాయిస్ తారాజువ్వలా ముందుకు దూకింది.

కెవ్వున అరుస్తూ ప్రక్కకు తప్పుకున్నారు ముసుగు మనుషులు. రోడ్ కడ్డంగా వున్న చెట్టు కారు ముందు చక్రాలకు తగిలి ప్రక్కకి దొర్లింది.

కారు నిరాటంకంగా ముందుకు సాగిపోయింది. మంజుల స్వేచ్ఛగా వూపిరి వదిలింది.

4

ఉదయం పదిగంటలైంది.

మంజుల ఇప్పుడు నివశిస్తోంది ఇల్లుకాదు. ఓ పెద్ద బిల్డింగ్. అది ఒకప్పుడు ఢిల్లీలోని పెద్ద స్మగ్లర్ ది. కొన్ని లక్షల ఖరీదు చేస్తుందది. జనరేటర్, స్విమ్మింగ్ పూల్ లాంటి సదుపాయాలు కూడా వున్నాయి.

భవనంబైట ఏదో శబ్దమైంది. మంజుల కనుబొమ్మలు ముడిపడ్డాయ్. చదువుతున్న పుస్తకాన్ని చటుక్కున మూసి మంచంమీంచి లేచింది. టీపాయ్ మీదున్న నిమ్మరసం గ్లాసుని రెండుగుక్కల్లో పూర్తి చేసి, దానిప్రక్కనే నిద్రపోతున్న బ్రెన్ గన్ ని అరచేతిలో బిగించి గబగబా బాల్కనీలోకి పరిగెట్టింది. కళ్ళు చిట్లించి క్రిందకు

చూస్తున్న మంజుల ఉలిక్కిపడింది.

దెయ్యంమనుషులు చీకట్లో గుంపులు గుంపులుగా నిలబడి గుసగుసలాడుకుంటున్నారు. మరికొంతమంది నీళ్ళ గొట్టంమీంచి పాకుతూ బాల్కనీవైపు వచ్చేస్తున్నారు.

మంజుల ఎందుకో చటుక్కున ప్రక్కకి తప్పుకొంది. ఓ యీటెలాంటి ఆయుధం రివ్వున వచ్చి, ఆమె భుజం ప్రక్కగా దూసుకుపోయి నేలకూలింది.

మంజుల తనలో తాను నవ్వుకుంటూ స్థంభానికి అమర్చిన ఓ స్విచ్ నొక్కింది. అంతే! బాల్కనీకి రెండు వైపులా అమర్చబడ్డ ఫ్లడ్ లైట్లు 'భక్' మంటూ వెల్గాయి. ఆ ప్రదేశమంతా పట్టపగలైంది. కాదు. మిట్టమధ్యాహ్నమైంది. ముసుగుమనుషులు 'షాక్' కొట్టినట్లు కివ్వున అరుస్తూ ముఖానికి చేతులు అడ్డంపెట్టుకొని కాలికి బుద్ధి చెప్పసాగారు. మంజుల చేతిలోని బరువైన బ్రెన్ గన్ వేటకుక్కలా మొరిగింది. కొంతమంది వికృతంగా అరుస్తూనే నేలకూలారు.

ధన్ ధన్...ధన్ ధన్.

మంజుల చేతిలోని మారణాయుధం విపరీతమైన శబ్దం చేస్తూ విసనకర్రలా తిరిగింది. వాటర్ పైప్ అధిరోహిస్తున్న పిశాచాలు, పురుగుల్లా రాలిపోయాయి. కొంతసేపటికి వాతావరణం చల్లబడింది. మంజుల మానసికంగా అలిసిపోయింది.

రేపుదయాన్నే ఢిల్లీకి గుడ్ బై కొట్టాలి. గుడిచుట్టూ తిరుగుతూంటే తన బుర్ర పాడైపోతోంది. గమ్యంలేని జీవితం తనది. కొన్నాళ్ళు ఇలాగే గడిపేస్తే తనకు పిచ్చెక్కిపోతుందేమో! అవును! తను ఈ పరిస్థితుల్లో ల్యూనటిక్ అయిపోయినా ఆశ్చర్యపోనక్కరలేదు.

అప్పుడు...అప్పుడు...

ప్రపంచంలోని చివరి మనిషి పిచ్చిది!

మాడ్!

ఇన్ సేన్!

పగ్లీ!

మంజుల పిచ్చిదానిలా నవ్వుకొంది. శరీరం ఊగిపోయేలా నవ్వుతోంది. ఆమె సున్నితమైన మస్తిష్కంలో చెలరేగే 'లావా' ను అర్పడానిక్కి అల్కాహోలే పెదవి విరిచింది. మంజుల తూలుతూ వెళ్ళి యూఫోమ్‌మీద వాలిపోయింది.

మంచానికి ఎదురుగా బీరువాకున్న నిలువుటద్దం ఆమె అమోఘ సౌందర్యాన్ని ప్రతిబింబించి, వెక్కిరించింది. మంజుల ముఖంలో నీలినీడలు క్రమ్ముకున్నాయ్!

తాను కన్య!

అనాఘ్రాత పుష్పం!

పదహారు వసంతాలు నిండని పరువం తనది.

"స్వీట్ సిక్స్‌టీన్" అనే పదం వాడేవాళ్ళు బ్రతికున్నప్పుడు మానవులు!

విజ్ఞాన సముపార్జనలో పడి తాను శారీరకసుఖాన్ని విస్మరించింది. దేశప్రజలచే చిన్నవయసులోనే తానో 'సాహస యువతి'గా స్త్రీ ప్రపంచాని కంతటికీ తలమానికంగా నిలబడాలనీ, ముద్ర వేసుకోవాలనీ, కన్య సహజంగా కనే బంగారు కలలను గొయ్యితీసి కప్పెట్టింది!

కాని...కాని...

మర్చిపోయిన ఆ శరీరశోభ ఇప్పుడు తనను వెక్కిరిస్తోంది! అద్దం ఆధారంగా తాను అందగత్తెనని తేలు

తోంది. కాని ఆ అందం అడవిమల్లెలా వాడిపోవాల్సిందేనా? మానసిక పరిపూర్ణతనిచ్చే ఇల్లాలి జీవితం, తల్లి జీవితం తన నుదుటిమీద వ్రాయడం మర్చిపోయాడా మందుకొట్టి బ్రహ్మదేవుడు?

ప్రపంచంలోని ఆత్మలన్నీ తనను చూసి నవ్వుతూనే ఉంటాయా?

మంజుల మెదడులో 'క్రోధం' పాముపిల్లలా కదులోంది. మెత్తని తలగడలో ముఖాన్ని దాచుకొని ఆమె కుమిలికుమిలి ఏడుస్తోంది.

మంజుల అయిదునిమిషాల తర్వాత కొద్దిగా పైకి లేచింది. తామర తూడులవంటి ఆమె చేతులు టీపాయ్ మీద వున్న చిన్నసీసాను అందుకున్నాయ్. సీసా లేబుల్ పైన 'యాల్లోనాల్' అన్న అక్షరాలు మెరుస్తున్నాయి. అవి ఇంగ్లాండ్ నుంచి దిగుమతి చెయ్యబడ్డ శక్తివంతమైన నిద్రమాత్రలు.

మంజుల రెండు టాబ్లెట్స్ నోటిలో వేసుకొని డ్రై 'జిన్' తాగింది. క్షణం తర్వాత గొంతుపట్టుకొని మత్తుగా వాలిపోయింది బెడ్ మీద.

5

ఎవరేమైపోయినా తనకు సంబంధం లేదన్నట్లు, 'ఎమర్జన్సీ'లో గవర్నమెంట్ ఉద్యోగిలా, సూర్యుడు తన కాంతిని భూగోళంమీదకి శక్తివంతంగా ప్రసరిస్తున్నాడు.

పాలం ఎయిర్‌పోర్ట్ నిర్మానుష్యంగా వుంది.

మంజుల సిగరెట్ పీలుస్తూ పాసింజర్స్ లాంజ్ లోంచి ముందుకు నడిచింది. టార్‌మెక్ పైన ఓ బోయింగ్ విమానం ఆగివుంది. మంజుల 'గాంగ్ వే'ను విమానంవైపు తోసుకుంటూ వెళ్ళింది. చకచకా మెట్లెక్కి బోయింగ్

అంతర్భాగం చేరింది.

ఫ్లయింగ్ క్లబ్‌లో తను హాబీకోసం నేర్చుకొన్న శిక్షణను జ్ఞప్తికి తెచ్చుకుంటూ పైలెట్ కాబిన్‌లోకి నడిచింది. కెప్టెన్ సీటులో కూర్చొని మంజుల ఇండియన్ ఎయిర్‌లైన్స్ రూట్ మాప్ తిరగేసింది. చూపుడు వ్రేలితో క్రింది పెదవిని రుద్దుకుంటూ అయిదునిముషాలు తనలో తాను ఏదో గొణుక్కుంది.

చివరికి కాబూల్ మీదుగా మాస్కో వెళ్ళడానికి నిశ్చయించుకొందామె.

మాప్ మూసేసి మంజుల ఫ్యూయల్ మీటర్ వగైరాలను పరీక్షించింది. సీటుకి అమర్చబడిన ఇలాస్టిక్ బెల్ట్‌ను నడుం చుట్టూ బిగించింది.

అద్దంలోంచి రన్‌వేవైపు చూస్తూ, ఇంజన్ స్టార్ట్ చేయబోతున్న మంజులకేదో జ్ఞాపకం వచ్చింది. తాను పే లోడ్ చెక్ చెయ్యడం మర్చిపోయింది. బెల్ట్సని రిలీవ్ చేసి మంజుల విమానం వెనుకభాగంవైపు నడిచింది. డోర్ తెరిచి ఉలిక్కిపడింది.

లోపల ఏవో పాకేజ్‌లు నిండివున్నాయి. ఎనలేని పాసింజర్ల రద్దీవల్ల స్పెషల్ రిక్వెస్ట్ మూలంగా ఒకోసారి ప్లేన్ పేలోడ్‌ని పూర్తిగా నింపడం జరుగుతుంది. పే లోడ్ అంటే విమానం మోయగల గరిష్ట బరువు. సీనియర్ పైలట్ లేకపోతే అది అప్పుడప్పుడు ప్రమాదాలకి దారి తీస్తుంది.

బోయింగ్ ఫ్లయిట్‌ను తాను మొట్టమొదటిసారిగా డ్రైవ్ చేయబోతోంది. తనకు పెద్ద నైపుణ్యం లేదు. అలాంటప్పుడు పేలోడ్ మూలంగా విమానానికి ప్రమాదం వాటిల్లవచ్చు. మంజుల పాకేజీలను డోర్‌గుండా విమానం

బయటకి విసిరేసింది. ఆమె నుదుటికి పట్టిన చెమట తుడుచుకొంటూ కాక్‌పిట్ వైపు నడిచింది.

రెండునిముషాల తర్వాత ఇంజన్స్ స్టార్ట్ చెయ్యబడ్డాయి. విమానం టార్‌మెక్‌మీంచి రన్‌వేమీదకి పాకి, అక్కడ్నుంచి వేగం రెట్టింపయింది. కొద్దిక్షణాల తర్వాత 'నోస్' పైకి లేచింది.

బోయింగ్ 707 మేఘాలమధ్య దూసుకుపోతోంది. మంజుల 'U' షేప్ రాడ్‌ని జాగ్రత్తగా త్రిప్పుతోంది. ముఖకవళికలుబట్టి ఆమె గుండె వేగంగా కొట్టుకుంటూందని చెప్పవచ్చు.

6

బోయింగ్ 707 ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్‌లో గ్రద్దలా వాలింది. మంజుల ముఖం విప్పారింది. 'సేఫ్ లాండింగ్' అనుకొంది ఉత్సాహంగా.

మంజుల 'నెర్వస్' తగ్గడానికి కొద్ది విస్కీ సేవించి కాబూల్ పట్టణంలోకి నడిచింది. ఆమెకు కొత్తగా ఏ విషయాలు అక్కడ కనబడలేదు. జీవంతోవున్న పసిపాప అయినా ఆమెకు కనబడలేదు. మంజుల రోడ్ వారగా వున్న ఓ పసుపురంగు ఓపెన్‌టాప్ కారులోకి దూరి ముందుకు పోనిచ్చింది.

అవును? తనను చూడ్డానికి ఎవరూ లేరు. సామరస్య సహజీవనంకోసం సంఘం లేక సమాజం ఏర్పరచిన సెన్సారిక్ రూల్స్ యిప్పుడు లేవుగా...

బట్టలు విప్పేసి నగ్నంగా తిరుగుతే...మంజుల తల విదిలించింది. 'ఛ...ఛ...ఏమిటి తనకు ఆదిమానవుడి ఆలోచనలు వస్తున్నాయ్' తనను తానే తిట్టుకుందామె.

మంజుల తృళ్ళిపడి ఎందుకో సడన్ బ్రేక్ వేసింది. కళ్ళు చిట్లించి భయంగా ముందుకి చూసింది. బుజ్... బుజ్...మంటూ శబ్దం వినబడుతోంది.

ఎదురుగా చూసి అదిరిపడింది మంజుల.

"ట్రి...ఫి...డ్స్" సన్నగా గొణిగింది. స్టీరింగ్ వీల్ మీద ఆమె చేతులు వణికాయి. ఎదురుగా ఓ కాలిబాట సన్నగా ఒంపులతిరిగి వుంది. మార్గానికి అటు ఇటు చెట్లు, పొదలు వున్నాయి. రోడ్ కడ్డంగా పొడుగ్గా, లతల్లా వున్న కొన్ని మొక్కలు అటు ఇటూ కదుల్తున్నాయ్. అవి తనవైపే వస్తున్నాయ్.

మనిషిని చంపగల మొక్క అది. పూర్వం బోటనీ డిపార్టుమెంటు దాన్ని ఏ క్లాసిఫికేషన్ కి చెట్టాలో తెలియక తికమక పడింది. చివరకు శాస్త్రజ్ఞులు దానికోరకు కొత్త 'ఫైలమ్' నే సృష్టించారు. ట్రిఫిడ్స్ అని నామకరణం చేసారు.

చూడ్డానికి మామూలు మొక్కలా ఉండేదది. కాండం లావుగా, ఎలాంటి కణువులూ లేకుండా నునుపు దేలి ఉంటుంది. ఈ కణువుల్లో ఎన్నో వందల సూక్ష్మ రంధ్రాలుంటాయ్. వాటికి ఆకులుండవ్. పెద పెద్ద తొడుగుల్లాంటివి మూడునాలుగు కాండానికి కలిసి ఉంటాయి. గాలికి అటూ ఇటూ ఊగుతూ మనిషి చేతులలాంటి భ్రమను కలిగిస్తాయి. వాటినే మేఘాహస్తాలు (సడోపోడియా) అంటారు.

సడోపోడియాలలో విషవాయువులుంటాయ్. అవి ఏ ప్రాణి దగ్గరగా వచ్చినట్టు పసిగట్టినా చేతులు విసిరినట్లే అది సడోపోడియాలను విసురుతోంది. అంతే! ఆ ప్రాణి అవుట్!

వాటికి గల సూక్ష్మరంధ్రాల్లోంచి విషవాయువులు పిచికారిలా వెలువడి ఆ ప్రాణిని చంపేస్తాయి.

శ్వాస శ్వ స్తనానికి కేటాయించబడిన కణాల్లోంచి బుజ్ బుజ్ మంటూ వింతశబ్దాలు వస్తయ్.

మంజుల ఆందోళిత మనస్కురాలై ముందుకు చూస్తోంది. ఇంతకీ అవి బయటికి ఎలా వచ్చాయ్?

జూలాజికల్ పార్కులో బంధిస్తారు వాటిని. ప్రాణికోటి అంతమవటంతో అవి స్వేచ్ఛపొంది వుండాలి.

ఆ ట్రిఫెడ్స్ శరీరం మీద చరుస్తే చర్మంమీద పచ్చని చారలు పడతయ్. ఆ దృశ్యాన్ని ఊహించిన మంజులకు ఒళ్ళు గగుర్పొడిచింది.

'అణుబాంబుల బారినుండి తప్పించుకోగలిగిన ప్రపంచంలోని చివరిమనిషి ఏదో జాతి మొక్కలతోటి చంపబడుతోంది. డామ్ షేమ్' అనుకొంది మంజుల.

కారు ముందుకు వెళ్దామంటే వీలులేదు. ట్రిఫిడ్స్ నాగుపాముల్లా దారికాసాయ్! రెండు వైపులా ఉన్న పొదల నిండా అవే! నేలమీదవి మెల్లిగా ముందుకువస్తున్నాయ్. మంజుల కారు బాక్ చేసే ఉద్దేశంతో వెనక్కి చూసింది. ఆమె గుండెలు దడదడ లాడాయి. వెనుక వైపు కూడా ట్రిఫిడ్స్ హీరోయిన్ని రేప్ చేయడానికి వచ్చిన విలన్ నవ్వుతున్నట్లు కదులుతున్నాయ్.

తలుపులు బిగించి కూర్చోడానికి వీలులేదు. ఖర్మకొద్దీ అది ఓపెన్ టాప్ కార్. మంజుల శరీరమంతా ముచ్చెమటలు పట్టాయ్.

రెండే రెండు క్షణాలు నిర్మలమైన మనస్సుతో కళ్ళు మూసుకొంది మంజుల. ఆమె మెదడులో ఏదో మెరిసింది.

ఆమె చటుక్కున పైకిలేచింది. చకచకా వెనుక సీటులోకి ప్రాకి 'డిక్కీ' వెనగ్గా తెరిచింది, మరుక్షణం ఆమె చేతిలో ఓ పెట్రోల్ డబ్బా ప్రత్యక్షమయింది.

ట్రిఫిడ్స్ తమ లక్ష్యం వైపు వేగంగా వస్తున్నాయ్.

మంజుల ఆలస్యం చేయలేదు. కారు ముందు భాగాన్నీ, వెనుక భాగాన్నీ పెట్రోలుతో తడిపేసింది. రెండు అగ్గి పుల్లలు ఖర్చుచేసి కారు రెండు వైపులా విసిరింది.

'దప్' మంటూ అంటుకొంది పెట్రోల్. కారు వెనుకా ముందూ మంటలు భగభగ మండుతున్నాయి. ట్రిఫిడ్స్ పిల్లిని చూసిన ఎలకలా వెనక్కి తగ్గాయ్. మంజుల కారుని రాకెట్‌లా ముందుకు దూకించింది. కారుతోపాటుమంటలు ముందుకు కదిలాయ్. ట్రిఫిడ్స్ చకచకా పాకి వెనక్కి తప్పుకున్నాయ్. కారు కదులుతూంటే మంటలు ప్రయాణిస్తున్నట్లుంది.

ఆలస్యం చేస్తే తాను బొగ్గుగా మారుతోంది. చకచకా ఆలోచించింది. ముందుకు చూస్తున్న ఆమె కళ్ళు మెరిసాయ్. అంతే! మంజుల స్టీరింగ్ వదిలేసి నేర్పుగా రహదారి వారగా ప్రవహిస్తున్న చెరువులోకి దూకేసింది. మండుతున్న కారు ఓ చెట్టుకు రాకెట్‌లా గుద్దింది.

పెద్ద విస్ఫోటం.

కరకర కాలిన చప్పుడు.

7

బోయింగ్ 707 ఆకాశాన్ని చీలుస్తూ ఎగురుతోంది.

మంజుల విమానాన్ని ఈసారి ఉత్సాహంగా నడుపుతోంది. ఒకసారి అలవాటపడంవల్ల విమానాన్ని నడపడంలో ఆమెకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ఏర్పడింది. తాను ఇరవై నిముషాల్లో మాస్కో చేరపోతోంది. మంజులకి

తాను ఎప్పుడో పుస్తకాల్లో చదివిన మాస్కో విశేషాలని స్వయంగా చూడబోతున్నందుకు ఉషారుగా వుంది.

పెట్రోగ్రాడ్, లెనిన్‌గ్రాడ్, రోస్టన్ ఆన్ డాన్, స్టాలిన్‌గ్రాడ్ పట్నాలు, ఎయిర్‌కండిషన్డ్ మెట్రోరైళ్ళు, ఎలక్ట్రిక్ బస్సులు, క్రెమ్లిన్ రాజభవనం జార్ చక్రవర్తుల పురాతన 'గ్రనోవిటయా పలాటా' కట్టడం, ఇంకా రెడ్ స్క్వేర్, అంతటి మహత్తర కట్టడం మరోచోట కట్టకూడదని పనివాడి కళ్ళు పీకించేసిన యివాన్ రాజు, సెయింట్ బేసిల్ చర్చ్, లెనిన్ మ్యూజియమ్, ముఖ్యంగా సంవత్సరాల తరబడి కృశించని విధంగా అమర్చబడిన లెనిన్ మహాశయుడి మృతదేహం తాను చూడబోతోంది.

తన జీవితంలో ఎప్పటినుంచో ఉన్న ఆకాంక్ష ప్రపంచాంతంలో నెరవేరుతోంది.

మంజుల ఆలోచనల్లోంచి ఉలిక్కిపడింది. ఆల్ ప్రూఫ్ గ్లాసెస్‌గుండా ముందుకు చూసింది. ఆకాశంలో ఏదో అలజడి అగపడుతోంది. గాలి సుడులు తిరుగుతూ ప్రయాణించడం ఆమె కంటపడింది, మంజుల నిలువెల్లా వణికి పోయింది.

సందేహం లేదు. తుఫాన్!

కొద్ది నిముషాల్లో విమానం భయంకర తుఫాన్‌లో చిక్కుకోబోతోంది. ప్రాపర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడానికి గ్రౌండ్ కంట్రోల్ సదుపాయాలు తనకులేవు. అంతటి భయంకర తుఫాన్‌లో నేర్పుగా తాను విమానం దించగలదా?

భగవాన్! మరోపదిహేను నిముషాల్లో సిరిమట్ జావో

విమానాశ్రయంలో హాయిగా దిగబోతున్న నాకీ పరీక్ష ఎందుకు పెట్టావ్?

స్త్రీలో ఉండే సహజమైన అబలా లక్షణాలు మంజుల మస్తిష్కంలో విజృంభించాయ్. విమానం అప్పటికే గాలిలో అల్లల్లాడుతోంది. మంజుల యావత్ శక్తినీ ఉపయోగించి బోయింగ్‌ను కంట్రోల్ చేస్తోంది. తుఫాన్ గాలి విమానాన్ని ముందు భాగాన ఉన్న ఆల్ ప్రూఫ్ అద్దాన్ని గుద్దుతోంది.

మంజుల ఏదో ఆలోచించి మాప్ తెరిచింది.

సిరిమెట్ జావో ఎయిర్‌పోర్ట్‌కి ముందుగా ఏవైనా విమానాశ్రయాలు ఉన్నాయేమోనని చూసింది. ఆమె కొంతసేపటికి పెదవి విరిచింది నిస్సహాయంగా.

మాస్కోకి సిరిమట్ జావో 20 మైళ్ళ దూరంలో తూర్పున ఉంది. బైకావో విమానాశ్రయం ఊరికి 20 మైళ్ళ దూరంలో ఉత్తరంగా ఉంది. మూడవది ఉమాకో ఎయిర్‌పోర్ట్. అది మాస్కోకి 15 మైళ్ళ దూరంలో పడమటి దిశగా ఉంది. మాస్కోకి దూరంగా ఏవీ కనబడ లేదు.

ఈ భీభత్స వాతావరణంలో తాను ఎక్కడ దిగగలదు? 'లైఫ్ ఎండ్స్ ఇన్ మినిట్స్' అనుకొంది మంజుల.

మంజులకేదో జ్ఞాపకం వచ్చి అదిరిపడింది.

అవును! రష్యాలో మంచు ఎక్కువ. రష్యన్ ఎయిర్ పోర్టులు మంచుతో కూడుకుని ఉంటాయి.

"రన్ వే"ని రోజురోజు క్లీన్ చేయాల్సి ఉంటుంది. సుమారు రెండు నెలలుపైగా వాటి దిక్కు దివాణం చూసేవాడు ఉండడు. అంటే అవి ఇప్పటికే రెండు గజాల

మందంలో ఐస్‌తో నిండుకొని ఉంటాయ్. మంజుల ఆత్మ స్థయిర్యం నశిస్తోంది.

బోయింగ్ 707 యూనియన్ ఆఫ్ సోవియట్ సోష లిస్ట్ రిపబ్లిక్స్ భూభాగం మీద రెక్క తెగిన పక్షిలా పరుగెడుతోంది. గాలి వత్తిడికి తలుపులు దబదబలాడుతు న్నాయి. ఆల్టీమీటర్ వైపు ఓసారి చూసింది మంజుల. మూడు మైళ్ళ ఎత్తులో వుంది విమానం. మంజుల ఇక తెగించడానికే నిశ్చయించుకొంది.

రెండు కాళ్ళను డ్రైవింగ్ రాడ్ మీద తన్నిపెట్టి నడుముకు పారాచూట్ బిగించింది. సేఫ్టీ బెల్టు విప్పేసి 'ఎమర్జన్సీ ఎగ్జిట్' తెరిచింది. గాలి కాబిన్‌లోకి 'రయ్' మంటూ దూసుకు వచ్చింది.

మంజుల భగవంతుడ్ని చివరిసారిగా ధ్యానించి గాల్లోకి దూకింది. కలర్‌ఫుల్ పారాచూట్ గొడుగులా విచ్చు కుంది. మంజుల కళ్ళు అలసటగా మూతలు పడ్డాయి. విమానం సుడిగాలిలో యిరుక్కొని బొంగరంలా తిరుగుతూ నేలకూలడం ఆమెకు లీలగా కనిపించింది. అలాగే ఆమె స్పృహతప్పిపోయింది.

8

మంజులకి స్పృహ వచ్చేసరికి తన నెవరో మోసుకుపో తున్నట్లు గ్రహించింది.

మినీస్కర్ట్, బ్లౌస్‌తో వున్న ఆమె కోమల శరీరాన్ని చలి కొరికి కొరికి వదిలిపెడుతోంది. వళ్ళంతా విపరీతమైన నొప్పులు... సన్నగా గాలి వీస్తోన్న శబ్దం, ఆమె కర్ణేం ద్రియాలను సోకుతోంది.

అసలు తానెలా బ్రతికింది? పారాచూట్ నేలమీదకు దిగేటప్పుడు సరియైన పద్ధతి అవలంబించకపోతే కాళ్ళు

తిరుగుతాయి, మెడ వంకరపోతుంది.

కాని...స్పృహలేని స్థితిలో తానెలా 'లాండ్' అయింది? ఏ 'ఇంజరీస్' లేకుండా తానెలా బయటపడింది?

మంజుల కళ్ళు మూసుకొనే ఆలోచిస్తోంది.

య్యాస్, బహుశా తను మెత్తని మంచులో కూలిపోవడంవల్ల తను రక్షింపబడి వుంటుంది. ఇంతకూ తనను మోసుకుపోతున్నది ఎవరు? మనుషులు బ్రతికిలేరుగా?

మంజుల బలహీనంగా కళ్ళు విప్పింది. అంతా చీకటి. కీచురాళ్ళ రొద. ఆమె కళ్ళు చిట్లించి చూసింది. అంతే! ఆమె నవనాడులు క్రుంగిపోసాగాయి. ఆమె స్పైనల్ కార్డ్ లోంచి చలి పుట్టుకొచ్చింది.

తనను మోసుకుపోతున్నది ఎవరో కాదు.

ముసుగు వ్యక్తులు!

దెయ్యం మనుషులు!

యాంటీ_హ్యూమన్స్!!

ఓ నిర్మానుష్యమైన వీధిలోంచి మోసుకుపోతున్నారు.

దూరంగా ఏదో మోటర్ సైకిల్ శబ్దం వినబడుతోంది.

మంజుల లేని ఓపికను తెచ్చుకుని తన చేతులని కాళ్ళని బలంగా గుంజింది. అంతే! ఆమె నేల మీద దబ్బున పడింది.

సరిగ్గా అదే సమయంలో మోటర్ సైకిల్ వైపునుండి ధన్...ధన్...మంటూ కాల్పులు వినబడ్డాయి. యిద్దరు పిశాచాలు కెవ్వున అరిచి నేలకూలాయి.

మంజుల అక్కడే చతికిలబడి వింతగా చూస్తోంది. మోటర్ సైకిల్ చక్కర్లు కొడుతూ మిగతా యిద్దరిమధ్య నుంచీ దూసుకుపోయింది. వాళ్ళ కాళ్ళ మీదుగా పరిగె

త్తాయి చక్రాలు. ఆ యిద్దరూ నేలమీద పడి వికృతంగా అరవసాగారు.

మంజుల మోటర్ సైకిల్ నడుపుతున్న వ్యక్తిని పరీక్షగా చూసింది. అతను...?

దెయ్యం కాదు!

అందమైన యువకుడు!

బలిష్టమైన యువకుడు!!

అతని చేతిలో ఎ. కె. 47 రష్యన్ గన్, నూనె రాసినట్లు మెరుస్తోంది.

"మిస్..." అన్నాడు ఆ యువకుడు.

"మంజుల" అందామె బలహీనంగా.

"నా పేరు పోవిన్ స్కీ. సోవియట్ దేశస్థుడనని ఈపాటికి గ్రహించేసి వుంటావు. ఆకాశంలో విమానం కనబడి ఆశ్చర్యపోయాను. అది కూలిపోవడం కూడా చూశాను. నీ కోసం వెతుక్కుంటూ బయల్దేరాను.

"ఆ దెయ్యాల గుంపు మరోటి రాకుండా మనం యిక్కడ్నుంచి పారిపోవాలి. గెటప్" అన్నాడు ఇంగ్లీషులో పోవిన్ స్కీ.

"నో. యిక్కడ్నించి కదల్లేను. చలివల్ల నా శరీరం కొయ్యబారినట్లుంది."

"ఆల్ రైట్" అంటూ జేబులోంచి ఓ బాటిల్ని తీసాడు పోవిన్ స్కీ.

"ఏమిటది?"

"ముందు తాగు తర్వాత చెప్తాను" బాటిల్ని పళ్ళ క్రింద నొక్కిపెట్టి ఓపెన్ చేశాడు పోవిన్ స్కీ.

బాటిల్ని ఆమె నోటికి ముందుంచాడు పోవిన్ స్కీ.

మంజుల రెండు గుటకలు వేసింది. ఆమె శరీరంలో నూతనో తేజం ప్రవేశించింది. వేడి కరెంట్‌లా ప్రవహించింది.

"చాలా బాగుంది, ఏమిటిది?"

"రష్యన్ వోడ్కా" అన్నాడతను నవ్వుతూ. "క్విక్ మోటర్ సైకిల్ ఎక్కు" పోవెన్‌స్కీ తన చేతిని అందించాడు. మంజుల తూలుతూ లేచి నిలబడింది.

దూరంగా ఎవరో పరిగెడుతున్న శబ్దం అవుతోంది. పోవెన్‌స్కీ మోటర్ సైకిల్ స్టార్టు చేశాడు. మంజుల అతనికి వెనుక కూర్చుంది. 'బర్' మంటూ స్టార్టయింది మోటర్ బైక్.

"హోల్డుమి టైట్" అన్నాడు పోవెన్‌స్కీ.

మంజుల అతని నడుం చుట్టూ చేతులు బిగించి వీపు మీద తల ఆన్చి కళ్ళు మూసుకొంది.

"థింగ్స్ గో బెటర్ విత్ వోడ్కా" అంది మత్తుగా.

9

ఫోమ్ బెడ్ మీద పసిపాపలా పడుకొని వుంది మంజుల. పోవెన్‌స్కీ నిస్సహాయంగా ఓ స్టూల్ మీద కూర్చున్నాడు. నిప్పు రాజేద్దామంటే పొడి కట్టెలు దొరకలేదు గతరాత్రి వర్షంవల్ల. ఆమె అరచేతులు, అరికాళ్ళు వేడి చేయసాగాడు పోవెన్‌స్కీ. అయినా ఆమెలో చలనం లేదు. "మంజూ!" ఆమె చెంపలు ప్రేమగా తట్టుతూ పిల్చాడు.

మంజుల ఏదో గొణుగుతోంది. చలివల్ల ఆమె పెదాలు వణుకుతున్నాయి.

పోవెన్‌స్కీ వెనక్కి తగ్గి రెండు క్షణాలు మంజుల వైపు చూస్తూ ఆలోచించాడు. ఎత్తయిన ఫోమ్ బెడ్‌లో

వీనస్‌లా మెరుస్తోంది మంజుల.

పచ్చటి బంగారు ఛాయ,
అందమైన ముఖం,
విశాలమైన కళ్లు,
సన్నగా పొడవైన చక్కటి ముక్కు,
చీల్చిన దొండపండులాంటి పెదాలు,
నునుపు దేరిన గడ్డం;
శంఖంలాంటి మెడ,
బాగా ఎత్తయిన స్తనాలు.
సన్నటి నడుము.

పొవెన్‌స్కీ ముందుకు నడిచి మంజులమీదకి వాలి పోయాడు. లక్కపిడతలాంటి ఆమె నోటిని, తన పెదిమలతో బిగించాడు. తన కాళ్ళను ఆమె కాళ్ళకు పెన వేశాడు. అతని చేతులు ఆమె బ్లౌస్ బటన్స్‌ను ఊడదీసాయి. లోపల బ్రాసియర్ లేదు. అమోఘమైన ఆమె గొమ్ములు బైటపడ్డాయి. అతని కళ్ళు చెదిరాయ్.

అతను ఆమె వక్షోజాలపై చేతులువేశాడు.

అతనిలో నరాలు పురెక్కి తెగిపోతాయ్ అన్నంత ఆవేశం రగుల్కొంటోంది.

అమోఘమైన అందం ఆమెది. ఆమెకు వేడి కావాలి. ఇంకా కళ్ళు తెరవలేదామె.

ఆమె గొమ్ముల నునుపుకి అతనిచేతులు జారుతున్నాయి. చెయ్యి ఒకచోట ఉండకుండా ఆమె ప్రదనానికి గతి తప్పుతోంది.

మంజుల ఉన్నట్లుండి కళ్ళు తెరిచింది. ఆమె ఉలిక్కి పడింది. "ఎక్కడ వున్నాను నేను?" అంది తల విదిలించి.

"మంజూ! మోటర్ సైకిల్—పొవెన్‌స్కీ!" అన్నా

డతను.

మంజులకు అన్ని విషయాలు చకచకా జ్ఞాపకం వచ్చాయి.

"మంజూ! ఐ బెగ్ యువర్ పార్డన్. నన్ను క్షమించు." అన్నాడతను ఆమె చెంపలు నిమురుతూ. మంజుల తన చేతిని అతని మెడచుట్టూ పెనవేసి అతని క్రింది పెదవి కొరికింది.

"నా బెటాల్ డియర్..." అంటూ అతడిని తన మీదికి లాక్కుంది.

పోవిన్‌స్కీ ముఖం విప్పారింది. ఆమెను రెండు చేతుల మధ్య బిగించి మెడక్రింద ముద్దుపెట్టుకుని, పులిలా విజృంభించాడు.

10

సంతృప్తిగా చూస్తున్న మంజుల శిరోజాలను అతను ప్రేమగా నిమిరాడు.

"మంజూ! భారతదేశపుటమ్మాయిలు అందంగా వుంటారని విన్నాను గానీ, అలాంటి శాంపిల్ ఒకటి నాకు దక్కుతుందని కల్లోకూడా అనుకోలేదు." అన్నాడు పోవిన్‌స్కీ ఆమె కళ్ళల్లోకి చూస్తూ.

మంజుల కళ్ళతో నవ్వింది. ఆమె కనురెప్పల వెంట్రుకలు పొడుగ్గా నల్లగా వంపు తిరిగివున్నాయి.

మంజుల చటుక్కున అతన్ని కౌగలించుకొంది. "పోవిన్! దేవుడిమీద ప్రమాణంచేసి చెప్పు. నన్ను విడిచి ఎక్కడికీ వెళ్ళవ్ కదూ!" అర్థింపుగా చూస్తూ అడిగింది మంజుల.

అతను ఆమె మెడని సున్నితంగా నిమిరాడు. "మంజూ! పిచ్చి ఆలోచనలు చేస్తున్నావ్. పోతే—

దేవుడిమీద రష్యన్లకు నమ్మకంలేదు. దేవుడిపేరు చెప్పి దుర్మార్గాలు చేయడంకంటే మానవశక్తితో మంచితనాన్ని సాధించడమే రష్యన్ల ఆశయం."

"నో ప్రవీన్! దేవుడున్నాడు. నువ్వు నాకు దేవుడిచ్చిన వరం. లేకపోతే మనం కల్సుకోము అసలు. ఒంటరి బ్రతుకులు బ్రతుకుతూ కొన్నాళ్ళకు చచ్చివుండేవాళ్ళం."

ప్రవీన్ నవ్వుతూ ఆమె అరచేతిని చేతిలోకి తీసుకొన్నాడు. "ఆల్ రైట్! మంజూ! నీ కోసం నా అలవాట్లు, నమ్మకాలు మార్చుకుంటాను. సరేనా! దేవుడు వున్నాడు. గాడ్ ఈజ్ దేర్. ఇంతకూ నీ దేవుడిపేరు చెప్పు, ప్రమాణం చేస్తాను."

"వెంకటేశ్వరస్వామి."

"వెంకట్ శరశామోవ్ అదేం పేరు. జీడిపప్పు నమిలినట్లుంది."

మంజుల పకపకా నవ్వింది. ఆ నవ్వులూ అల్లరి విన్నాక ఋష్యశృంగుడికైనా ఏదో నేరం చేయాలనిపిస్తుంది.

"నమస్కారం తల్లీ! నీ దేవుడిపేరు నేను పలకలేను." అంటూ ఆమె నోటిమీద చెయ్యివేశాడు.

"మంజూ! నువ్వే నా ప్రాణం! నీ పెదవుల తోడుగా నిన్ను వదిలి ఒక్క క్షణంకూడా గడపను సరేనా?"

మంజుల ప్రేమాతిశయంతో అతన్ని గుండెలమీదకి లాక్కుంది.

"ప్రవీన్. మరి మనం పెళ్ళి ఎప్పుడు చేసుకొందాం" అమాయకంగా అడిగింది మంజుల.

ప్రవీన్ వానజల్లులా నవ్వాడు. "పిచ్చిపిల్ల! అది సంఘంకోసం ఏర్పరచబడ్డ నియమం.నిన్ను వదిలేసి దేన్నో ఎత్తుకుపోడానికి నాకు దెయ్యాలు తప్ప ఎవరూలేరు."

"సారీ డార్లింగ్!" మంజుల నాలిక కొరుక్కుంది.

"ఇట్సాల్ రైట్ డార్లింగ్! అసలువిషయం విను. మనం రేపట్నుంచీ హనీమూన్ కి వరల్డు ట్రిప్ వెడుతున్నాం. అడిగే రాస్కెల్ లేడు కాబట్టి మనకి పాస్ పోర్టులు, వీసాలు అక్కర్లేదు. రైళ్లు కార్లు, విమానాలు, సబ్ మెరీన్ లు అన్నీ మనవే!"

"మీ దేశంలోని కాశ్మీర్ లో మనం ప్రేమించుకోవాలి. పారిస్ లో ఈఫిల్ టవర్ దగ్గర మనం ఆడుకోవాలి. ఇంకా వండర్స్ ఆఫ్ ది వరల్డ్ అన్నీ ఒకటొకటిగా చూస్తాం. ఒకో దేశ రాజధానిలో ఒకోసారి, ఒకో పద్ధతిలో..." అంటూ మంజుల చెవిలో ఏదో చెప్పాడు.

"ఛీ, పాడు మాటలు" అంది మంజుల సిగ్గు పడిపోతూ.

"ఇంతకీ వస్తావా? నీకు టూరింగ్ బోర్ అంటే మానేద్దాం."

"షోవిన్. నువ్వు ప్రక్కన వుంటే నేను నరకంలో కయినా రెడీ."

"మంజూ!ఐ లవ్ యూ!" అన్నాడతను ఆనందంగా.

"మంజూ లవ్స్ యూ డార్లింగ్" అందామె తడిసిన కళ్ళతో.

* * *

"'ది లిబరేషన్' పిక్చర్ చూశావా?"

"య్యాస్ షోవిన్! అందుకే నిన్ను ఎక్కడో చూసినట్లుంది అని చెప్పాను. ఆ వార్ లో నీ కుడిచెయ్యి విరిగిపోయింది కదూ." అంది మంజుల ప్రశ్నార్థకంగా.

"మంజూ! అది సినిమా!" అన్నాడతను నవ్వుతూ.

"ఓహ్! హాట్సాఫ్ టు ది టెక్నిషియన్స్. నీ మొండి చేతిలోంచి రక్తం కారడం చూసి నిజంగానే అలా అనిపించింది. భయంవేసిందికూడ."

"మంజూ! ఆ విషయం అలా వుంచు. నేను బ్రతికి

వుండేగలగడంలో వున్న రహస్యం చెబుతున్నాను నీకు. స్వంతంగా ఓ పిక్చర్ తీయాలనే తలంపు వచ్చింది నాకు. నాకు ఫొటోగ్రఫీ అంటే పిచ్చి యిష్టంగా వుండేది. నా చిత్రానికి కామెరా బాధ్యత నేనే వహించడానికి పూనుకున్నాను.

"ఆర్కిటిక్ సముద్రంలో ముత్యాలు ఏరే సీన్ తీయవలసి వచ్చింది. లొకేషన్ కోసం సముద్రంలో మకాం వేశాను. బాతిస్కోపు సప్లై చేసింది నాకు ప్రభుత్వం. అందులో కావల్సినన్ని ఆక్సిజన్ సిలిండర్స్ వున్నాయి." పోవిన్ కంఠం గద్గదమైంది. "మంజూ! నా పని పూర్తి చేసుకొని నటీనటుల్ని తీసుకువెళ్ళడానికి భూతలంపైకి వచ్చాను. కాని అప్పటికే ఆలస్యమైంది. ప్రపంచమంతా నాశనమైందని తెల్సుకొన్నాను. ఆల్కహాల్ ప్రభావం చేత యాంటి-హ్యూమన్స్‌గా మారిన నా యూనిట్‌లోని నటులు విచక్షణారహితంగా నన్నే చంపడానికి ప్రయత్నించారు." అంటూ ఆగాడు పోవిన్‌స్కీ.

"పోవిన్! మనం గతాన్ని త్రవ్వకోవద్దు" అందామె ఓదార్పుగా. పోవెన్‌స్కీ తల వూపాడు. ఆమె భుజం చుట్టూ చేయివేసి దగ్గరగా నడుస్తూ అన్నాడు.

"అవును మంజూ! సృష్టి మనద్వారా మళ్ళీ ప్రారంభం కాబోతోంది. మన చరిత్ర భావితరంవాళ్ళు పాఠాలుగా చదువుకుంటారు. అదే మనకు సంతృప్తి."

మంజుల నవ్వుతూ అతని చేతికో సిగరెట్ ఇచ్చింది. ఇద్దరు సిగరెట్లు పీలుస్తూ, ఒకరి చేతుల్నొకరు బంధించుకొని అందమైన మాస్క్వానది వేపు పరుగులు తీసారు.

(ఆంగ్లచిత్రం 'ఒమేగామాన్' ఆధారంగా.

—: ఐపోయింది :—